# మత్స్య సంబంధిత విషయాలపై జరిగిన భారత్-శ్రీ లంక సంయుక్త కమిటీ సమావేశము పై జాయింట్ ప్రెస్ ప్రకటన

ఆగస్టు 29, 2014

మత్స్య సంబంధిత విషయాలపై భారత్-శ్రీ లంక సంయుక్త కమిటీ మొదటి సమావేశము న్యూ ఢిల్లీ లో 29 ఆగస్టు, 2014 న జరిగినది. భారత డెలిగేషన్ కు యానిమల్ హస్బండ్రీ, డైరీయింగ్ మరియు ఫిషెరీస్ విభాగ సంయుక్త కార్యదర్శి డా. రాజ శేఖర్ వుంద్రు నేతృత్వం వహించగా, శ్రీ లంక డెలిగేషన్ కు వారి ఫిషెరీస్ & అక్వాటిక్ రిసోర్సస్ డైరెక్టర్ జనరల్ శ్రీ నిమల్ హెట్టియరాచ్చి నేతృత్వం వహించారు.

ఫిషెరీస్ లో ద్వైపాక్షిక సహకారము కోసం మార్గాలను జాయింట్ కమిటీ పరిశీలించింది. ఇరు పక్షాలు వారి వారి శాస్త్రీయ సంస్థలు పరిశోధన, అభివృద్ధి మరియు కెపాసిటీ బిల్డింగ్ రంగములలో ఉమ్మడిగా కలిసి పనిచేసే అవకాశాలను పరిక్షించుటకు అంగీకరించాయి. ప్రస్తుతం ఏ బోన ఫిడే జాలరి రెండు దేశాల అదుపులో లేరని జాయింట్ కమిటీ గమనించింది. ఫిషెరీస్ రంగములో జాయింట్ వెంచర్ మెకానిజం ల గురించి కూడా ఇరు పక్షాలు చర్చించాయి.

మత్స్య సంబంధిత విషయాలపై సంయుక్త కమిటీ స్థాయిలో ద్వైపాక్షిక చర్చలను నడపాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ, ఇరు పక్షాలు సంయుక్త కమిటీ తదుపరి సమావేశమును కొలంబొ లో పరస్పర సంప్రదింపుల తరువాయి నిర్ణయించిన తేదీలలో జరపాలని అంగీకరించాయి.

న్యూ ఢిల్లీ

ఆగస్టు 29, 2014